# జేఈఈ, ఇంటర్ ఇంటిగ్రేటెడ్ ప్రిపరేషన్ ప్లాన్

Published: Wed,November 25, 2015 04:49 AM

A+ A A-

దేశవ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు రాసే JEE Main పరీక్ష ఈ విద్యాసంవత్సరంలో ఏప్రిల్ 3, 2016న ఆఫ్‌లైన్ (పేపర్, పెన్సిల్ మోడ్)లో, ఏప్రిల్ 9, 10న ఆన్‌లైన్ మోడ్‌లో జరుగనున్నది. ఈ పరీక్ష ఆధారంగానే IITలకు విద్యార్థులను ఎంపిక చేసే JEE Advanced పరీక్షకు అర్హత లభిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఇంజినీరింగ్ విద్యాలయాల ప్రవేశాన్ని నిర్దేశించే ఈ JEE Main పరీక్ష ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. NIT ఇతర CFTI (Centrally Funded Technical Institution)లో సీట్ల కేటాయింపు కోసం ర్యాంకులను JEE Main scoreలో 60 శాతం బోర్డు మార్కుల నార్మలైజ్డ్ స్కోరు 40 శాతం తీసుకొని వాటి ఆధారంగా నిర్ణయిస్తారు. కావున విద్యార్థి రెండు పరీక్షల్లోనూ ఉత్తమంగా రాణిస్తేనే మంచి ర్యాంకు సాధ్యమవుతుంది. కావున ఈ తుది అంకంలో విద్యార్థి JEE Main, ఇంటర్‌లపైనా సమాన దృష్టి పెట్టాలి. ఈ దశలో విద్యార్థి అత్యుత్తమంగా రాణించడానికి కొన్ని సూచనలు.



1) Goal setting అనేది ఈ దశలో కచ్చితంగా చేసుకోవాలి. ఇప్పటివరకు రాసిన పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థి JEE Main scoreని టార్గెట్ చేసుకోవాలి. అలాగే ఫస్టియర్ ఇంటర్ మార్కుల ఆధారంగా సెకండియర్ స్కోర్‌ను టార్గెట్ చేసుకోవచ్చు.
2) ఏ కాలేజీ సీటు పొందాలని ఆశిస్తున్నాం, ఏ బ్రాంచి ఎంపిక చేసుకోవాలి, దానికి కావాల్సిన ర్యాంకు, అందుకు పొందాల్సిన మార్కులపై ఒక అవగాహన ఉండాలి. ఉదాహరణకు NIT వరంగల్‌లో ఒక OC విద్యార్థి కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించాలంటే తన ర్యాంకు AIR 1400లోపు ర్యాంకు ఉండాలి. ఆ ర్యాంకు కోసం ఇంటర్‌లో 980 మార్కులు తెచ్చుకునే విద్యార్థి JEE Mainలో 240 టార్గెట్ చేయాలి. అదే ఇంటర్‌లో 985 వచ్చే విద్యార్థికి జేఈఈ-మెయిన్‌లో 225 పైచిలుకు మార్కులు సరిపోవచ్చు.
3) డిసెంబర్ చివరి వరకు జేఈఈ-మెయిన్ ప్రిపరేషన్ పూర్తి చేసుకోవాలి. జనవరిలో ఇంటర్‌తోపాటు జేఈఈ ప్రాక్టీస్ చేయాలి. ఫిబ్రవరిలో పూర్తిగా ఇంటర్మీడియట్‌కు మాత్రమే కేటాయించాలి.
4) జనవరిలో జేఈఈకి ఎంత సమయం కేటాయించాలనేది విద్యార్థి ఫస్ట్ ఇయర్ మార్కులను బట్టి అంచనావేసుకోవచ్చు. 460 పైగావచ్చిన విద్యార్థులు సగం సమయం జేఈఈ మెయిన్‌కు ప్రిపేర్ అయితే 455 కంటే తక్కువ వచ్చిన విద్యార్థులు మాత్రం సమయ పూర్తిగా ఇంటర్‌కే కేటాయించాలి.

## రసాయనశాస్త్రం

-పరీక్ష రాస్తున్న 3 గంటల సమయంలో విద్యార్థిని తికమక పెట్టేవిగా భౌతికశాస్త్రం, గణితశాస్త్రం ఉంటాయి. సమయంలో కొంత ఉపశమన

రసాయనశాస్త్ర పరీక్ష సాల్వ్ చేస్తున్నప్పుడే దొరుకుతుంది. సగటున విద్యార్థి రసాయనశాస్త్ర పరీక్షలను పూర్తి చేయడానికి 40 నుంచి 45 నిమిషాల సమయం కేటాయించుకోవాలి. తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు సాధించాలంటే రసాయశాస్త్రంపై పట్టు సాధించడం ఎంతో కీలకం. అత్యధికంగా రసాయనశాస్త్రంలో ఎక్కువ శాతం ప్రశ్నలు నేరుగా ఇంటర్ పాఠ్యపుసకాల నుంచే వస్తాయి. కావున ఇంటర్‌తోపాటు Main ప్రిపరేషన్‌ను అనుసంధానం చేసుకోవడం కెమిస్ట్రీ తప్పక చేయాల్సిన పని. ఒక పాఠ్యాంశాన్ని NCERT పుస్తకం నుంచే ఒకసారి మొత్తం క్షుణ్ణంగా చదివిన తరువాత రెండోసారి తిరిగి చదువుతూ ప్రతి విషయంపై పేపర్ సెట్టర్ ఆబ్జెక్టివ్ విధానంలో ఆ విషయంపై ప్రశ్నలు ఎలా సంధించవచ్చు, ఆ ప్రశ్నలకు జవాబులు ఏ రీతిలో రాయాలో ఆకళింపు చేసుకోవాలి. దీని తరువాత గత సంవత్సరాల AIEEE, JEE Main ప్రశ్నపత్రాల్లో ఆ పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలను సాధించాలి. తరువాత అదే పాఠ్యాంశంలో ఇంటర్మీడియెట్‌లో వచ్చే 2, 4, 8 మార్కుల ప్రశ్నలను బోర్డు విధానంలో రాయడం ప్రాక్టీస్ చేసుకోవాలి. ఈ విధంగా ఏకబిగిన అటు ఇంటర్మీడియెట్, ఇటు JEE Mainలలో మంచి మార్కులను పొందడానికి ఇంటిగ్రేటెడ్ విధానంలో తర్ఫీదు పొందాలి.

## రసాయనశాస్త్రంలో మంచి మార్కుల కోసం...

1) రసాయశాస్త్రంలో ఆర్గానిక్, ఇన్ ఆర్గానిక్, ఫిజికల్ నుంచి దాదాపు సమపాళ్లలో ప్రశ్నలు అడుగుతారు. అన్ని పాఠ్యాంశాలు కొన్ని ప్రాథమిక సూత్రాలపై ఆధారపడి ఉంటాయి. ఆ ప్రాథమిక సూత్రాలు కలిగిఉన్న పాఠ్యాంశాలపై గట్టి పట్టుసాధించాలి. రసాయశాస్త్రంలో ఆ పాఠ్యాంశాలను కెమికల్ బాండింగ్, పీరియాడికల్ టేబుల్, స్టాకియోమెట్రి, నామక్యులేచర్, రియాక్షన్ మెకానిజమ్స్‌ను ఆర్గానిక్ కెమిస్ట్రీగా పేర్కొనవచ్చు.
2) ఫిజికల్ కెమిస్ట్రీ ప్రశ్నలను సాధించడానికి ప్రాక్టీసు ఎంతైనా అవసరం. కొంతమంది విద్యార్థులకు ఇది కఠినంగా అనిపిస్తుంది. ఫిజికల్ కెమిస్ట్రీ బాగా కఠినంగా అనిపిస్తున్న విద్యార్థులు దానిని మొత్తంగా వదిలివేయకుండా దానిలో సులువైన ప్రశ్నలు వచ్చే భాగాలపై తప్పక పట్టు సాధించాలి. అవి Surface Chemistry, Solutions, Chemical kinetics, Nuclear Che -mistry, gaseous state. మిగతా చాప్టర్లలో కనీసం ఇంటర్మీడియెట్ టెక్ట్స్‌బుక్‌లనైనా క్షుణ్ణంగా చదవాలి.
3) చాలామంది విద్యార్థులు ఇబ్బందిపడే విషయం ఆర్గానిక్ కెమిస్ట్రీ. దీనిపై పట్టు సాధించాలంటే ముందుగా రియాక్షన్ మెకానిజమ్‌పై పట్టు సాధించాలి. చాలామంది విద్యార్థులు రియాక్షన్ మెకానిజమ్‌ను తక్కువగా చదివి మిగతా పాఠ్యాంశాలను చదవడం మొదలుపెడుతారు. అందుకే వారికి ఆర్గానిక్ కెమిస్ట్రీ కఠినంగా అనిపిస్తుంది. కావున మొదట జనరల్ ఆర్గానిక్ కెమిస్ట్రీపై పట్టు సాధించిన తరువాత మిగతా చాప్టర్లను చదివినట్లయితే ఆర్గానిక్ కెమిస్ట్రీలో నూటికి నూరుశాతం మార్కులు తెచ్చుకోవడం సులభమవుతుంది.
4) JEE Mainలో అత్యంత సులువుగా సంధించిన ప్రశ్నలని ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీలోనివే. ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీపై పట్టు సాధించడానికి ఇంటర్మీడియెట్ పుస్తకాలను క్షుణ్ణంగా చదివి దానిలో కీలక విషయాలన్నింటిని సంగ్రహించి టేబులర్ ఫార్మాట్‌లో నోట్స్ ప్రిపేర్ చేసుకున్నట్లయితే ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రిపరేషన్ చాలా సులువు. పరీక్షకు ముందు పునశ్చరణ చేసుకోవడానికి కూడా ఎంతో ఉపకరిస్తుంది. రసాయనశాస్త్రంలో పట్టు సాధించడానికి అత్యంత కీలకమైన విషయం పునశ్చరణ. చదివిన విషయాలను కనీసం 3-5 సార్లు పునశ్చరణ చేసుకోవాలి.

## భౌతికశాస్త్రం

టాప్ ర్యాంకర్లను నిర్ధారించేది భౌతికశాస్త్రం. మంచి ర్యాంకు సాధించాలంటే భౌతికశాస్త్రంపై పట్టు తప్పనిసరి. గత సంవత్సరాల ప్రశ్నపత్రాలన్నింటినీ విశ్లేషించినట్లయితే విద్యార్థులను బాగా ఇబ్బంది పెడుతుంది. దీనిపై పట్టు సాధించినట్లయితే JEEలో ఉత్తమ ర్యాంకు సాధించడానికి సోపానాన్ని ఏర్పరుచుకున్నట్లే. ఫిజిక్స్‌లో గుర్తుపెట్టుకోవాల్సిన విషయాలు తక్కువే అయినా ప్రశ్నల్లో వైవిధ్యం వాటిని సాధించేందుకు కావాల్సిన పరిజ్ఞానం చాలా ఎక్కువగా ఉంటుంది. కావున JEE Main పరీక్ష ఇంటర్ పరీక్ష నుంచి ఎంతో భిన్నంగా ఉంటుంది. గుర్తుపెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే JEE main భౌతికశాస్త్రం ప్రశ్నలను సాధించడానికి కావాల్సిన ముడిసరుకు మొత్తం ఇంటర్మీడియెట్ పాఠ్యపుస్తకంలోనే ఉంది. కావున ఇంటర్ పాఠ్యపుస్తకాన్ని క్షుణ్ణంగా చదివి ఆకళింపు చేసుకొని ఆ తరువాత మంచి ప్రాక్టీస్ పుస్తకం (ఉదా. హెచ్‌సీ వర్మ, ఆబ్జెక్టివ్ ఫిజిక్స్ ఫర్ జేఈఈ మెయిన్) నుంచి ప్రశ్నలను ప్రాక్టీస్ చేయాలి. తరువాత గత సంవత్సరాల్లో JEE మెయిన్, AIEEEలలో అడిగిన ప్రశ్నలను పాఠ్యాంశాలవారీగా సాధన చేసుకోవాలి. ఫిజిక్స్‌లో మంచి మార్కుల కోసం..
-భౌతికశాస్త్రంలో అప్లికేషన్, Conceptual unders -tandingల కలయికగా ప్రశ్నలు ఉంటాయి. వీటిని సాధించడానికి కొన్ని మ్యాథమెటికల్ స్కిల్స్ అవసరం. కావున Vectors, Differentiation, Inegrationల ఫిజికల్ అప్లికేషన్ పార్ట్‌ను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. అలాగే Various fundeme -ntal Quantitiesలను బాగా అర్థం చేసుకోవాలి. Newton Laws, Work Power Energyల్లో ఉండే ప్రాథమిక అంశాలపైనే భౌతికశాస్త్ర పునాదులు ఉన్నాయి. కావున వీటిపై పట్టు సాధించడం తప్పనిసరి భౌతికశాస్త్రంలో సులువుగా నేర్చుకోదగ్గ పాఠ్యాంశాలు Waves, Modern Physics, Gravit -aiton Heat, Surface Tension. Electricity, AC Circuitiesగా పేర్కొనవచ్చు. వీటిపై పట్టు సాధించినట్లయితే 40 శాతం మార్కులు ఫిజిక్స్‌లో సులువుగా సంపాదించవచ్చు. భౌతికశాస్త్రంలో ప్రశ్నలు చదివేటప్పుడు చాలా జాగ్రత్తగా చదవాలి. వీటికి సంబంధించిన Diagrams నీటుగా వేసుకొని ప్రశ్నను సాధించినట్లయితే నెగెటివ్‌నెస్ తగ్గుతుంది.

# మ్యాథమెటిక్స్

1) JEE -Mainలో ఉత్తమమైన మార్కులు సాధనలో కీలకపాత్ర పోషించేది మ్యాథమెటిక్స్. దీనిలో ఉత్తమమైన మార్కులు సాధించాలంటే విషయ పరిజ్ఞానంతో పాటు సమయ పాలన కూడా అత్యంత ఆవశ్యకం. కాన్సెప్ట్ అప్లికేషన్ల ప్రశ్నలు ఒక 25 శాతం ఉంటే మిగతా 75 శాతం ప్రశ్నలు కాన్సెప్ట్ అప్లికేషన్లతో పాటు న్యూమరికల్ ఎబిలిటీని కూడా టెస్ట్ చేసేవి ఉంటాయి. కాబట్టి మ్యాథమెటిక్స్ సబ్జెక్టు విషయంలో ప్రాక్టీస్ అనేది తప్పనిసరి.
2) రాబోయే 45 రోజుల్లో ఒక ప్రణాళికాబద్ధంగా రాని చాప్టర్లను నేర్చుకుంటూ వచ్చిన చాప్టర్లన్నింటినీ పునశ్చరణ చేసుకోవాలి. కాన్సెప్ట్, ఫార్ములాల కోసం ఇంటర్మీడియెట్ పాఠ్యపుస్తకాన్ని క్షుణ్ణంగా చదివితే సరిపోతుంది. వాటి అప్లికేషన్ల కోసం AIEEE, JEE మెయిన్ గత ప్రశ్నపత్రాలన్నింటిలోని ప్రశ్నలను, చాప్టర్‌వైస్‌గా సాల్వ్ చేసుకొని చాప్టర్‌కి 50 ప్రశ్నలు తగ్గకుండా సాధన చేయాలి.
3) JEE Mainలో ప్రతి చాప్టర్ నుంచి ప్రశ్నలు అడుడుతున్నారు. కాబట్టి ప్రతి చాప్టర్‌లోనూ కనీసం ఇంటర్ స్థాయిలోనైనా పట్టు సాధించడం ఎంతైనా అవసరం. ప్రతి సంవత్సరం ఒక 10 నుంచి 12 చాలా సులువైన ప్రశ్నలు అడుగుతారు. వీటిని సాల్వ్ చేయడాని కోసం ఇంటర్ కాన్సెప్ట్‌పై పట్టు, గత సంవత్సర పేపర్లన్నీ క్షుణ్ణంగా అర్థం చేసుకొని సాల్వ్ చేసినట్లయితే సరిపోతుంది.
4) కొన్ని చాప్టర్ల ఉపయోగం వేరే చాప్టర్లలోనూ ఉంటుంది. ఉదాహరణకి Quadratic equations, Progressions, Trigonometry, Straight lines, Determinants, Differentiation. కాబట్టి ఈ చాప్టర్లపై పట్టు సాధించడం తప్పనిసరి. అలాగే ఎక్కువగా ప్రశ్నలడిగే కాన్సెప్ట్‌లన్నింటినీ క్షుణ్ణంగా చదువుకోవాలి. దిగువ తెలిపిన కాన్సెప్ట్స్‌పై ప్రతీ సంవత్సరం ప్రశ్నలు అడుగుతున్నారు. ఆ కాన్సెప్ట్స్ Coplanarity of Vectors, Triple Products, lines in 3d Indeterminate forms, Improper limits, Area, Tangents, monotonicity, Newton-Lebritz rule.

-అదేవిధంగా గతేడాది IITలో అడిగిన ప్రశ్నలు కొన్ని Main పరీక్షల్లో తరుచుగా పునరావృతమవుతున్నాయి. కాబట్టి గతేడాది IIT, JEEల్లో/JEE Advancedలో వచ్చిన ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వాటి వెంట ఉన్న కాన్సెప్ట్స్‌ను, ఆ కాన్సెప్ట్ అప్లికేషన్ కూడా చూసుకుంటే మంచిది.
-మ్యాథ్స్‌లో ప్రశ్నలు ఛేదించే వేగం ఎంత అవసరమో ఆక్యురసీ కూడా అంతే అవసరం. నెగెటివ్ మార్కులు రాకుండా చూసుకోవాలంటే చదువుతున్న విషయాలను అరకొరగా చదవకుండా క్షుణ్ణంగా చదువుకోవాలి. నెగెటివ్ మార్కుల విషయానికొస్తే రెండు రకాలుగా తప్పులు చేస్తున్నారు. ఒకటి క్యాలిక్యులేషన్ మిస్టేక్ అయితే రెండోది కాన్సెప్చువల్ మిస్టేక్. సరైన సమయపాలనతో ధైర్యం కోల్పోకుండా ఏకాగ్రతతో పరీక్ష రాసినట్లయితే క్యాలిక్యులేషన్ మిస్టేక్స్ చాలా తక్కువవుతాయి. అంతేకాకుండా బ్లైండ్ గెస్సింగ్స్ చేసిన పట్టులేని విషయాలపై ఊహాజనితమైన జవాబులిచ్చిన నెగెటివ్ మార్కులు వచ్చే అవకాశం అత్యధికంగా ఉంటుంది.




-Conceptual mistakes జరగకుండా చూసుకోవాలంటే ఆ ఫండమెంటల్ కాన్సెప్ట్స్‌ని క్షుణ్ణంగా నేర్చుకోవాలి. ప్రతీ ఫంక్షన్ డొమెయిన్ రేంజ్‌లను దృష్టిలో పెట్టుకొని నియమానుసారంగానే ప్రశ్నలను ఛేదించాలి. కొన్ని ప్రశ్నలను పూర్తిగా ఛేదించకుండానే లాజికల్‌గా జవాబు చెప్పి సమయం మిగుల్చుకొనే విషయాలెన్నో ఉంటాయి. కాబట్టి ఏదైనా ప్రశ్నను లాజికల్ సాధించే అవకాశమున్నప్పుడు అది వదులుకోకుండా చేస్తే టాప్ ర్యాంక్ పొందవచ్చు.
-దాదాపుగా మ్యాథ్స్ పేపర్ మొత్తం సాల్వ్ చేయడానికి 70-75 నిమిషాల వ్యవధి అవసరం. దీనిని చివర పెట్టుకొంటే టెన్షన్‌తో చాలావరకు తప్పు చేస్తున్నారు. కావున మ్యాథ్స్ పేపర్‌ని మొదటి రెండున్నర గంటల్లో పూర్తి చేసుకోవాలి.

423Tags

